క్లుప్తంగా

రెడ్‌క్రాస్ సేవలు విస్తృతం చేద్దాం

నాగర్‌కర్నూల్ క్రైం: రెడ్‌క్రాస్ సేవలు విస్తృతం చేద్దామని రెడ్‌క్రాస్ జిల్లా సెక్రటరీ రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం పనులు పూర్తి కోసం ఫండ్స్ సేకరించాలన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ట్రెజరర్ రాధ కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీధర్, రెడ్ క్రాస్ సభ్యులు డా. వెంకట్ దాస్, కుమార్, రాజ్ కుమార్, దినకర్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



బిజినేపల్లి/కోడేరు: బిజినేపల్లి మండలం పాలెం, కోడేరులో ఉన్న ఎరువుల దుకాణాలను ఆయా మండలాల ఏఓలు నీతి, శ్రీరాం తనిఖీ చేశారు. దుకాణాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈఓ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపిక

తెలకపల్లి: మండల కేంద్రంలోని కేకేరెడ్డి పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ నెల 22వ తేదీన ఆన్‌లైన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సాయిసాత్విక్, రోహిత్‌తేజలు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను అభినందించారు.

వాల్ పోస్టర్ విడుదల



కల్వకుర్తి టౌన్: నాగర్‌కర్నూల్ జిల్లా ప్రాంతానికి రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రైల్వే సాధన సమితి కన్వీనర్ శ్రీహరి వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహంలో సాధన సమితి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు అరవింద్ చారి, సందీప్, బాలశంకర్, పెద్దయ్యయాదవ్, శేఖర్, నీలంకృష్ణ, రాఘవేంద్ర, అశోక్‌గౌడ్‌లు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వెల్దండ: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలిక ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం డీఎస్ఆర్ గ్రూప్, ఆగ్రో రైతు సేవా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. సుధాకర్‌రావు, శ్రీనివాస్‌రావు, మల్కేడి రాజు, ప్రవీణ్, నరేందర్, రమేష్, ప్రిన్సిపాల్ స్రవంతి ఉన్నారు.

ఎస్‌ఐగా పుట్ట మహేష్

తాడూరు: మండల ఎస్‌ఐగా పుట్ట మహేష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్‌ఐగా పనిచేస్తున్న రామన్‌గౌడ్ నాగర్‌కర్నూల్‌కు వీఆర్‌పై వెళ్లారు. ఆయన స్థానంలో వనపర్తిలో విధులు నిర్వహించిన మహేష్ బాధ్యతలు స్వీకరించారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

నాగర్‌కర్నూల్‌రూరల్: దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పొదిల రామయ్య, టౌన్ హమాలీ యూనియన్ నాయకులు వెంకటస్వామి, భాస్కర్, కృష్ణయ్య, మల్లయ్య, వెంకటయ్య, ధర్మయ్య, బాలయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రింటర్ బహూకరణ



ఉప్పునుంతల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991–92 బ్యాచ్ పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలకు కలర్ ప్రింటర్‌ను బహూకరించారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ.12 వేలు విలువ చేసే ప్రింటర్‌ను అందజేసినట్లు హెచ్‌ం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో తిర్పతయ్య, పరమేశ్వర్‌రెడ్డి, కిషన్, తిర్పతయ్య, వెంకటేష్‌గౌడ్, సునిత తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో బీఆర్‌ఎస్ కార్యాలయంలో



మన్ననూరు జీసీసీ కార్యాలయంలో..



ఉప్పునుంతలలో



కల్వకుర్తి మండలం సుద్దకల్‌లో



చారకొండలో

త్రివర్ణ పతాకం రెపరెపలు

ఘనంగా గణతంత్ర వేడుకలు

నాగర్‌కర్నూల్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల ఎదుట జాతీయజెండాను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గువ్వలబాల్‌రాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, మున్సిపల్ చైర్మన్ కల్పనాభాస్కర్‌గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కందనూలు: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ శాంతాకుమారి, జెడ్పీ సీఈఓ ఉషలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కల్పన జెండాను ఎగురవేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం స్థలంలో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు బంగారు శృతి,దిలీప్ చారి,జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానం చేశారు. స్థానిక బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మన్ననూర్: స్థానికగ్రామ పంచాయతీలో సర్పంచ్ శ్రీరాం జాతీయ జెండాను ఎగురువేశారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు పెద్దిరాజ్, ఛత్రునాయక్, పద్మ, కాశమ్మ, ఐటీడీఏ కార్యాలయం ఏఓ జాఫర్, జీసీసీలో మేనేజర్ సంతోష్ కుమార్, అటవీశాఖ ఎదుట ఎఫ్‌డీఓ విశాల్ జెండాను ఎగురవేశారు.

ఉప్పునుంతల: తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్, ఐకేపీ ఎదుట ఆయా శాఖల అధికారులు జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తాబితారాణి, ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు, ఎస్‌ఐ గురుస్వామి, ఏపీఎం సైదులు వైద్యాధికారులు బిక్కులాల్, నరేందర్, పీఏసీఎస్ చైర్మన్ సత్తు భూపాల్‌రావు జెడ్పీటీసీ అనంతప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని సుద్దకల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. సర్పంచ్ వనజ, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో 200 మందికి బహుమతులను అందజేశారు. మండలంలోని తాండ్రలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాయతి ఆశాదీప్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. హెచ్‌ఎం ప్రసన్న, కోశాధికారి శ్రీనివాస్, కిషన్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

చారకొండ: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నిర్మల విజేందర్ గౌడ్, ఏఓ కార్యాలయంలో ఏఓ చిన్న హుస్సేన్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంచి గణతంత్ర వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. చంద్రాయన్‌పల్లి, చారకొండ జూపల్లి గ్రామాల్లో దేశ నాయకుల వేషధారణతో విద్యార్థులు అందరిని అలరించారు.

బల్మూర్: పలు గ్రామాల్లో పాఠశాలల విద్యార్థులు ప్రభాతభేరి నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అరుణ, తహసీల్దార్ కార్యాలయంలో సలీమొద్దీన్, సింగిల్‌విండో ఎదుట చైర్మన్ నర్సయ్యయాదవ్, గ్రంథాలయం ఎదుట ఎంపీడీఓ దేవన్న జాతీయ జెండాను ఎగురవేశారు.

అమ్రాబాద్: అమ్రాబాద్, పదరలో తహసీల్దార్లు శ్రీకాంత్, తబితారాణిలు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ రామ్మోహన్, ఎంపీపీ శ్రీనివాసులు, వ్యవసాయాధికారి సందీప్, ఎంఈఓ బాలకిషన్, సీఐ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీఓ కృష్ణ, ఏవో నీతి, ఎస్‌ఐ రాములుయాదవ్, పాలెం ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ మల్లారెడ్డి, కేవీకే కో–ఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, నవోదయ ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్‌లు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.

లింగాల: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉమ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ లింగమ్మ, పోలీసు స్టేషన్ ఎదుట ఎస్‌ఐ శ్రీనివాసులు జాతాయ జెండకు వందన చేశారు.

వంగూరు: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్మయి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కురుమూర్తి, వ్యవసాయ కార్యాలయం లో ఏఓ తనూజారాజు, ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

తాడూరు: మండలంలోని మేడిపూర్, చర్ల ఇటిక్యాల, అల్లాపూర్ పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బలాన్‌పల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను సర్పంచ్ అశోక్ అభినందించారు.

పెద్దకొత్తపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ఈసూఫ్‌అలీ, పాల్గొన్నారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. లిటిల్‌బర్డ్ స్కూల్ విద్యార్థులు దేశనాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు.

కల్వకుర్తి టౌన్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సీనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి శ్రీదేవి, మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వాసుపత్రి, ఇతర కార్యాలయాలలో జాతీయ జెండాను ఆయా కార్యాలయాల అధికారులు ఎగురవేశారు.

ఊర్కొండ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బక్క రాధాజంగయ్య జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవరణలో నవ భారతి అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషన్ హెల్త్ గేమ్స్ ఆర్ట్స్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆ సంఘం అధ్యక్షుడు మ్యాకల శ్రీనివాసులు, యువకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. వివిధ వేషధారణతో ఆకట్టుకున్నారు. ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో మెజిస్ట్రేట్ ఆర్‌వీఎస్‌ఎస్ మిథున్ తేజ, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ నాగరాజు, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జెడ్పీటీసీ జూపల్లి భాగ్యమ్మ, ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎంపీపీ భోజ్యానాయక్, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ రాజయ్య, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రైవేటు అధ్యాపకులు బిగులు రవికుమార్ 200 మందికి రాజ్యాంగం పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు మహనీయుల వేషధారణలో ర్యాలీలో పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంతో పాటు మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోల్, కొండూరు గ్రామాల్లో జాతీయ జెండాలను చేతబూని నినాదాలు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ హిమబిందు, ఎంపీడీఓ రామయ్య, సర్పంచ్ సువర్ణమ్మ, ఎర్రశ్రీను, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు ఎదుట జాతీయజెండా రెపరెపలాడింది. తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీఓ భాస్కర్ పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ వెంకటస్వామి, అంబేద్కర్ విగ్రహం ఎదుట నాగశేషయ్య, ఆదిసోమనాథ్, గ్రంథాలయం ఎదుట యాహియా జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

వెల్దండ: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, సీఐ కార్యాలయంలో సీఐ సోమ నర్సయ్య, పోలీస్‌స్టేషన్‌పై ఎస్‌ఐ శ్రీనివాసుల జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ కార్యాలయాల ఎదుట అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అచ్చంపేట మున్సిపల్ సిబ్బందికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పారిశుద్యానికి సంబంధించిన వస్తువులు అందజేశారు.



నాగర్‌కర్నూల్‌లో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి



బల్మూర్‌లో



అమ్రాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో..



బిజినేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..



తాడూరులో



కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి



కల్వకుర్తిలో..



కొల్లాపూర్‌లో..



పెద్దకొత్తపల్లిలో..



వెల్దండలో..



కోడేరులో..



తెలకపల్లిలో



పెంట్లవెల్లిలో విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

పేద విద్యార్థులకు రూ.లక్ష సాయం



చారకొండ: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ రూ.లక్ష విరాళంగా అందజేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు యాదగిరికి చెక్కు అందజేశారు. అదేవిధంగా గ్రామాని చెందిన కెమోని మధు రూ.20 వేలు, ఉపాధ్యాయుడు జంగు నాయక్ రూ.10 వేలు, చంద్రశేఖర్ రూ.10 వేల విరాళం ప్రకటించారు.

డీఏవీ ఆంగ్ల పాఠశాలలో

దోమలపెంట: ఈగలపెంటలోని డీఏవీ ఆంగ్ల పాఠశాలలో ఇద్దరి పేద విద్యార్థులకు భూగర్భ కేంద్రం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మల్లికార్జున ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పది జీపీఏ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు సాయం చేస్తామని ప్రకటించారు. సివిల్ ఎస్‌ఈ రవీంద్రకుమార్, ప్రిన్సిపాల్ జె.ప్రసాద్, పాల్గొన్నారు.

కరాటే విద్యార్థికి..



పెద్దకొత్తపల్లి: అంతర్జాతీయ స్థాయిలో కరాటే పోటీలో పాల్గొనేందుకు వెళ్తున్న బాలుకు ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ గౌరమ్మ, ఎంపీటీసీ శశికళ, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహులు కలిసి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు.

కోడేరు: మండల కేంద్రానికి చెందిన వడ్ల ముత్యాలమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు శుక్రవారం బాధిత కుటుంబాన్ని వేంకటేశ్వర దేవాలయ సమితి చైర్మన్ హనుముల కృష్ణ పరామర్శించి రూ.10వేలు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దూరెడ్డి సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డిలు రూ.5వేలు అందజేశారు.

ప్లేట్లు, నోట్ బుక్స్ వితరణ

లింగాల: మండలంలోని అంబట్‌పల్లి ఉన్నత పాఠశాల, కోమటికుంట, జీల్గుపల్లి, శాయిన్‌పేట, పద్మన్నపల్లి తదితర పాఠశాలల్లో విద్యార్థులకు ప్లేట్లు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అంబట్‌పల్లి, జీల్గుపల్లి సర్పంచు, ఉప సర్పంచులను ఆయా పాఠశాలల యాజమాన్యాలు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు తాహెర్‌పాషా, అంజిలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



కొల్లాపూర్: పట్టణానికి చెందిన కంప్యూటర్ ఆపరేటర్ టప్పు మహేష్ వర్ధంతి సందర్భంగా అతని మిత్రులు శుక్రవారం పేదలకు అన్నదానం చేశారు. మహేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నర్సింహ్మారావు, రహీంపాషా, వెంకటేష్‌యాదవ్, చింటు, కేతూరి ఉన్నారు.

కారు, బైక్ ఢీ: ఒకరికి గాయాలు

వెల్దండ: మండలంలోని తుంకిబండతండా ఎదుట శుక్రవారం రాత్రి కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ బైక్‌పై కల్వకుర్తి నుంచి వెళ్తున్నారు. మార్గమధ్యలో హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారిపై తుంకిబండతండా ఎదురుగా హైదరాబాదు నుంచి బల్మూర్ వెళ్తున్న కారు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శ్రీకాంత్‌కు తీవ్ర గాయలయ్యాయి. బాధితుడిని 108లో ఆమనగల్లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కేసు నమోదు

ఉప్పునుంతల: మండల కేంద్రానికి చెందిన మేడమోని లింగమయ్యపై శుక్రవారం వ్యవసాయ పొలం వద్ద దాయాదులు మేడమోని సాయిబాబు, అతని తల్లి మేడమోని లక్ష్మమ్మలు దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గురుస్వామి తెలిపారు.

కార్మికులకు సన్మానం

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్మికులతో పాటు పాఠశాల విద్యార్థులకు జీరో ఖాతాలు అందించిన ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్‌ను, పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఎస్‌ఎంసీ చైర్మన్ మల్లేష్‌ను సన్మానించారు.

మండల అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

వెల్దండ: రిక్రియేషన్ క్లబ్ నూతన మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా వై. శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా వి. ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా వెంకటరమణారెడ్డి, క్రీడ కార్యదర్శిగా అమర్‌నాథ్‌యాదవ్, సాంస్కృతిక కార్యదర్శిగా శేఖర్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా శివకుమార్‌లు ఎన్నికయ్యారు. బచ్చు రామకృష్ణ, వెంకట్‌రెడ్డి, ఉన్నారు.

మెటీరియల్స్ పంపిణీ

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్ క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం మెటీరియల్‌ను పంపిణీ చేశారు. క్లబ్ చైర్‌పర్సన్ శ్రీదేవి, మహానంద్‌రెడ్డి, రంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ ఖాజా, వైస్ ఎంపీపీ భీంరెడ్డి, పాల్గొన్నారు.



కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణలు సరికాదు

పాన్‌గల్: కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే బీఆర్‌ఎస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెబుతామని మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ భాస్కర్‌యాదవ్, గోవర్ధన్ సాగర్, రాముయాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీపీపై దాడి విషయంలో బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ, మంత్రి జూపల్లిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వ్యక్తులు బీఆర్‌ఎస్ నాయకులు పెంచి పోషించిన వారేనని, వారు అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసిన దళితబంధు పథకంలో వ్యక్తిగత కక్షలను తమ పార్టీపై రుద్దడం సరికాదన్నారు. దాడులు, భూకబ్జాల సంస్కృతి బీఆర్‌ఎస్ పార్టీదే తప్ప కాంగ్రెస్‌ది కాదన్నారు. ఎన్నికలల్లో బీఆర్‌ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పిన వారికి ఇంకా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. కులం పేరుతో నాయకులను దూషించే పద్ధతి మంచిది కాదని హితువు పలికారు.

మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ



కల్వకుర్తిరూరల్: మండలంలోని జీడిపల్లిలో శుక్రవారం మహాత్మాగాంధీ విగ్రహాన్ని వాసవీక్లబ్ ఇంటర్‌నేషనల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కల్వ హరికృష్ణ, కల్మిచర్ల రమేష్, జగదీశ్వర్, శ్రీధర్, వాసవీక్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ కృష్ణయ్య, ఉప సర్పంచ్ ఖాజా, ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

కల్వకుర్తిరూరల్: రాష్ట్ర శాసనసభ ఆవరణలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి భారత జాగృతి జిల్లా అధ్యక్షురాలు మిరియాల పావని ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భారతి, లలితమ్మ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.